క్లుప్తంగా

ఘనంగా సాయినాథుని వార్షికోత్సవం

గోపవరం : మండలంలోని బుచ్చనపల్లె గ్రామంలో కొలువైన శ్రీషిరిడి సాయినాథ్ తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కూకట్లపల్లె నారాయణ, వెంకమ్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బెంగుళూరుకు చెందిన భరతనాట్యం, పాటకచ్చేరి, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరింపజేశారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

చాపాడు : మండల పరిధిలోని విశ్వనాథపురం గ్రామంలో పునర్నిర్మితమైన శ్రీ గణపతి సీతా లక్ష్మణ హనుమద్ సమేత శ్రీ రామచంద్రుల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు శుక్రవారం నుంచి ఘనంగా నిర్వహించనున్నారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ వేడుకల్లో పలు రకాల పూజా కార్యక్రమాలను చేపట్టనున్నారు. శుక్రవారం గణపతి గోపూజతో ప్రారంభమై శనివారం యంత్రాభిషేకం, రుద్ర చంద్ర హోమాలు, గ్రామోత్సవం, ఆదివారం విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ, సీతారాముల కల్యాణం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శుక్ర, శని, ఆదివారాల్లో మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

పోరుమామిళ్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గురువారం ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, తోమాస్‌రెడ్డి దంపతులు ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు ప్రసాదరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి విద్యార్థులకు అంద చేశారు.

నేడు గదుల వేలంపాట

బ్రహ్మంగారిమఠం : స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో మండల పరిషత్ ఆధ్వర్యంలో నిర్మించిన రెండు వ్యాపార గదులను శుక్రవారం 11గంటలకు బహిరంగ వేలం వేయనున్నట్లు ఎంపీడీఓ వెంగమునిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం వరకు ముగ్గురు ఔత్సాహికదారులు డిపాజిట్‌లు చెల్లించారని, వారు మాత్రమే వేలంలో పాల్గొంటారన్నారు. ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి సమక్షంలో వేలం జరుగుతుందన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తులను ఆదరించాలి

ప్రొద్దుటూరు క్రైం : కుష్టు వ్యాధిగ్రస్తులను ప్రేమతో ఆదరించాలని 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి తెలిపారు. స్థానిక వైఎంఆర్‌కాలనీలోని లేపాక్షి డిగ్రీ కాలేజీలో కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలోని ఆరోగ్యకేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, సీఓ ఎంవీ సుబ్బారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శర్మ, హెల్త్ సెక్రటరీ కె.జ్యోతి పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌కు నిధులు కేటాయించకపోవడం అన్యాయం

ప్రొద్దుటూరు కల్చరల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కడప స్టీల్ ప్లాంట్‌కు నిధులు కేటాయించకపోవడం అన్యాయమని డీవైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్ రాజ్, ఎస్‌ఎఫ్‌ఐ కార్యదర్శి సురేష్ తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద డీవైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అధికార, ప్రతిపక్షాలు రెండూ కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సురేష్‌నాయక్, అజయ్, ఉదయ్ పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

జగ్గయ్యపేట అర్బన్: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని ఉక్కు కళావేదికలో జరిగిన 66 వ ఏపీ స్టేట్ స్కూల్ గేమ్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్–2023 పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించారు. అండర్–17 బాలుర విభాగంలో జిల్లాకు చెందిన కూర్మనాథ్ ప్రతిభ చూపాడు. అలాగే టీమ్ చాంపియన్‌షిప్స్‌లో కడప బాలికల, బాలుర జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. విజేతలకు గురువారం బహుమతి ప్రదానం చేశారు.

పార్టీ కార్యక్రమాల్లో ప్రొద్దుటూరు టాప్

- 11 నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం
- సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాల నిర్వహణలో మన నియోజకవర్గమే ముందు వరసలో ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. స్థానిక శ్రీదేవి ఫంక్షన్ హాల్‌లో గురువారం ప్రొద్దుటూరు మండల పరిధిలోని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా మనమే ముందున్నామని తెలిపారు. ఇంకో వారం రోజుల్లో నియోజకవర్గంలో ఈ కార్యక్రమం పూర్తవుతుందని, తర్వాత రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలోచిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 11 నుంచి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఇందులో భాగంగా కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు ఇంటింటికి వెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం నియమించిన ఆరు వేల మంది తమ కుటుంబ సభ్యులేనని, వారికి ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని తెలిపారు.

చేసిన మంచిని చెప్పి ఓట్లు అడుగుదాం

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన మేలును వివరించి ఓట్లు అడుగుదామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. కన్వీనర్లు, గృహ సారథులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లినప్పుడు టీడీపీ ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి తేడాను వివరించాలని చెప్పారు. 175కు 175 కొట్టాల్సిందే.. జగనన్న మాట నిలబెట్టాల్సిందే అనే నినాదాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రా రెడ్డిని గెలిపించండి

ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ జేష్టాది శారద, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, ఎంపీపీ శేఖర్ యాదవ్, మండల గ్రామ సచివాలయాల ఇన్‌చార్జి కల్లూరు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, పట్టణ సచివాలయాల ఇన్‌చార్జి కాకర్ల నాగేశ్వరరెడ్డి, రాజుపాళెం మండల ఇన్‌చార్జి వెలవలి శేఖర్‌రెడ్డి, రాజుపాళెం మండల కన్వీనర్ గుద్దేటి రాజారాంరెడ్డి పాల్గొన్నారు.

రోడ్లు, మురుగు కాలువలు నిర్మిస్తాం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : అమృతానగర్‌లో రోడ్లు, డ్రైనేజీ కాలువలను నిర్మిస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మండలంలోని కొత్తపల్లె పంచాయతీ అమృతానగర్‌లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమృతానగర్‌లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.పలు చోట్ల రోడ్లు, డ్రైనేజి కాలువల సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో కొత్తపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి రాజారాంరెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్, ఎంపీటీసీ డిష్ శ్రీను, వార్డు మెంబర్లు అరుణకుమార్,


సమస్యల గురించి ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

హనుమాన్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, మోషా, సుమలత, స్వాతి, బీబీచాన్, తిరుపాల్‌రెడ్డి, గోపాల్ యాదవ్, తాటి లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

కుష్టువ్యాధి లక్షణాలపై అవగాహన

గోపవరం : కుష్టువ్యాధి లక్షణాలు, జాగ్రత్తలపై విద్యార్థినీలకు డాక్టర్ జియావుల్లా అవగాహన కల్పించారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు కుష్టువ్యాధి లక్షణాలపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. గురువారం మండలంలోని గురుకుల పాఠశాలలో కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టువ్యాధి వలన కలిగే అంగవైకల్యం గురించి వివరించారు. వ్యాధి పట్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దీనికి చికిత్స ఉందని ఆయన తెలిపారు. వ్యాధి లక్షణాలు ఏవైనా ఉంటే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ గౌస్, హెల్త్ సూపర్‌వైజర్ శివరామిరెడ్డి, ఆరోగ్య కార్యకర్త అఖిలభాను, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కుష్టువ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ జియావుల్లా

మానసిక వికలాంగులకు పింఛన్ పంపిణీ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక వికాస్ విహార్ మానసిక వికలాంగుల పాఠశాలలోని 45 మంది విద్యార్థులకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు గురువారం ఒక్కొక్కరికి రూ.600 చొప్పున పింఛన్ అందించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ కళావతి మాట్లాడుతూ దాతలు సన్నుతి శ్రీనివాసులు, ముత్యాలపాటి శేషగిరిరావు, పల్లా సుబ్రహ్మణ్యం కుమార్తె పల్లా లీల ఒక్కో విద్యార్థికి రూ.200 చొప్పున 40 మందికి ఇచ్చారన్నారు. సంస్థ ప్రెసిడెంట్ సన్నుతి శ్రీనివాసులు, విద్యాకమిటీ చైర్మన్ చిట్టెం రమేష్, డైరెక్టర్ శ్రీధర్, మాలేపాటి సుబ్రహ్మణ్యం, దేవానంద్, సుజాత సుబ్రహ్మణ్యం, ప్రసాద్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.


పింఛన్ అందిస్తున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

బిందు సేద్యంతో నీటి ఆదా

బద్వేలు అర్బన్ : బిందుసేద్యం(డ్రిప్ ఇరిగేషన్) విధానంలో పంటను సాగు చేస్తే నీటిని ఆదా చేయవచ్చని ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు (ఏపీఎంఐపీ) ఏపీడీ మురళీధర్‌రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు మద్రిపాటి నాగరాజులు తెలిపారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో బద్వేలు వ్యవసాయ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల ఆర్బీకే గ్రామ వ్యవసాయ సహాయకులతో బిందుసేద్యంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ బిందు సేద్యం ద్వారా నీటి కొరతను అధికమించవచ్చని తెలిపారు. ఉద్యాన పంటలకే కాకుండా వ్యవసాయ పంటలకు కూడా డ్రిప్, స్ప్రింకర్లను ఉపయోగించుకోవచ్చని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని ఆర్బీకే సిబ్బందిని కోరారు. పంట కాలువల ద్వారా వ్యవసాయం చేసే కన్నా డ్రిప్ ద్వారా వ్యవసాయం చేయడం ద్వారా సారవంతమైన మట్టి కొట్టుకుపోకుండా ఉంటుందన్నారు. డ్రిప్, స్ప్రింకర్లు అవసరమైన రైతులు ఆయా ఆర్బీకేల సిబ్బందిని కలిసి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా మండలాల వ్యవసాయాధికారులు చంద్రమోహన్‌రెడ్డి, రామకృష్ణయ్య, ఏపీఎంఐపీ అధికారులు ప్రగతి, జయసుబ్బారెడ్డి, ఆయా కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణాధికారి ఓబయ్య, గ్రామ వ్యవసాయ సంచాలకులు పాల్గొన్నారు.


డ్రిప్ పరికరాలు ఆవశ్యకతపై రూపొందించిన పుస్తకాలను విడుదల చేస్తున్న అధికారులు

హేమలతను అభినందించిన పాఠశాల సిబ్బంది

బి.కోడూరు : మండలంలోని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలకు చెందిన హేమలత అనే విద్యార్థినీ రబ్బీ పోటీల్లో విజేతగా నిలిచిందని పాఠశాల స్పెషలాఫీసర్ శ్రీలత తెలిపారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు కర్నూలులో జరిగిన అండర్–14 రబ్బీ పోటీల్లో కడప జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించిన హేమలత మొదటిస్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల సిబ్బంది హేమలతను అభినందించారు. విజేతగా నిలిచేందుకు కృషి చేసిన పీఈటీని ఆమె అభినందించారు.

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

ఎమ్మెల్యే డాక్టర్ సుధ


లబ్ధిదారురాలికి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్ : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఏ గడపకు వెళ్లినా... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో తమ జీవితాల్లో వెలుగులు నిండాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సుధ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని అబ్బరాతివీధి సచివాలయ పరిధి 5వ వార్డులోని ఎగువ, దిగువ బ్రాహ్మణవీధులు, దూళ్ల వీధి, మార్కెట్‌వీధిలలో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రతి గడపను సందర్శించారు. మూడేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మేనిఫెస్టోను ఒక భగవద్గీతగా, ఖురాన్‌గా, బైబిల్‌గా భావించి అందులో పొందుపరిచిన ప్రతి హామీని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. విద్య, వైద్యం, మహిళల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు దేశంలో ఎక్కడా అమలులో లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఖాతాల్లోకే నగదు జమ చేస్తున్నారని వివరించారు. ఇంత మంచి పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, అడా చైర్మన్ గురుమోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాలక్ష్మీదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్‌వీ సాయికృష్ణ, మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, పుత్తా శ్రీరాములు, శివయ్య, చెన్నకృష్ణారెడ్డి, అవుల శ్రీను, అనిల్, కుప్పాల రమణ, షరీఫ్, మౌలాలి, షఫి, కొండపల్లి సుబ్బారావు, కౌన్సిలర్లు రత్నమ్మ, మహేష్, యువజన విభాగం నాయకులు రాజేష్, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, అర్బన్ ఎస్ఐ శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

కాశినాయన : పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ సుధ అన్నారు. గురువారం మండలంలోని మిద్దెల, మూలపల్లె, నరసన్నపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఆయా పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించడంతో పాటు తమ ప్రభుత్వానికి మద్దతు పలకాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసేందుకు సహకరించాలని కోరారు. మూలపల్లె గ్రామస్తులు మూడు నెలల నుంచి రేషన్ అందించడంలేదని ఎమ్మెల్యేకు తెలిపారు. సంబంధిత అధికారులను పిలిపించి ఎందుకు రేషన్ పంపిణీ చేయడంలేదని మందలించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదిత్యరెడ్డి, మాజీ బద్వేలు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కె.రమణారెడ్డి, సర్పంచ్ వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, బాలనారాయణరెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, వెంకటనారాయణ, యల్లయ్య, ఎంపీడీఓ ముజఫర్‌రహీమ్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు శిక్షణ

ప్రొద్దుటూరు : స్థానిక కొత్తపల్లె బైపాస్ రోడ్డులోని శ్రీదేవి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఉదయం 9 గంటలకు మున్సిపాలిటీలోని 1 నుంచి 23 సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ కన్వీనర్ల ఇన్‌చార్జి కాకర్ల నాగేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు హాజరుకావాలని కోరారు.

బద్వేలు అర్బన్ : మున్సిపాలిటీలో నూతనంగా నియమించబడిన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో పాటు వలంటీర్లకు స్థానిక నెల్లూరు రోడ్డులోని కల్యాణ వేంకటేశ్వరస్వామి కల్యాణమండపంలో శుక్రవారం ఉదయం 8:30 గంటలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ కన్వీనర్ ఈ.వై.యద్దారెడ్డిలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, నియోజకవర్గ పరిశీలకులు ఎస్.వి.జగన్‌మోహన్‌రెడ్డిలు హాజరు కానున్నట్లు వారు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పంట నమోదు పరిశీలన

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్‌రెడ్డి గురువారం కామనూరు, బొల్లవరం గ్రామాల్లో పరిధిలో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. పంట నమోదులో భాగంగా ఆయన వివరాలను పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో వివరాలను అడిగి తెలుసుకున్నారు.మండల వ్యవసాయాధికారి శివశంకర్‌రెడ్డి, వీఏఏలు కమలి, శివశంకర్ పాల్గొన్నారు.

నేడు యేరువ పెద్దయ్యస్వామి తిరుణాల

కలసపాడు : మండలంలోని పాతరామాపురం గ్రామంలోని సగిలేరు ఒడ్డున వెలసిన యేరువ పెద్దయ్యస్వామి తిరుణాల శుక్రవారం నిర్వహిస్తున్నట్లు యేరువ పెద్దయ్యస్వామి ఆరవతరం మనుమడు యేరువ చిన్నపెద్దయ్య తెలిపారు. 3వ తేదీ ఉదయం గణపతిపూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ ఆరాధన, స్వామి వారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, రాత్రి కలశపూజ, అర్చన, భజనలు, కోలాటాలు ఉంటాయని, రాత్రి 9 గంటలకు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటకం ఉంటుందని తెలిపారు.

ఆధ్యాత్మికంగా ముందుకు వెళ్లాలి

రాజుపాళెం : హిందూ ధర్మాన్ని ఆచరిస్తూ ఆధ్యాత్మికంగా ప్రజలంతా ముందుకెళ్లాలని నైమిషారణ్య పీఠాధిపతి, హిందూ ధార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీబాలబ్రహ్మానంద సరస్వతి అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వెల్లాలలో గురువారం సాయంత్రం శ్రీచెన్నకేశవ, సంజీవరాయ స్వాములను ఆయన దర్శించుకున్నారు.అర్చకులు ఆలయ చరిత్రను వివరించారు. అనంతరం ధ్యాన మందిరంలో పురాణ దేవత విజ్ఞాన ప్రవచనాల కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రవచనాలు వినిపించారు. ఆలయ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, ఈవో నరసయ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు బలరామిరెడ్డి ఆధ్వర్యంలో పీఠాధిపతికి సత్కరించారు.


నైమిషారణ్య పీఠాధిపతిని సత్కరిస్తున్న దృశ్యం

సంక్షేమం పుష్కలం.. ప్రజాదరణ పదిలం

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి


దోశ వేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి


మైదుకూరు: డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఖాజీపేట : కులాలు, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కిందని అందుకే గ్రామాల్లో ప్రజల ఆదరణ లభిస్తోందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని దుంపలగట్టు పంచాయతీలో నిర్వహించారు. దుంపలగట్టు హరిజనవాడ, బీసీకాలనీ, దుంపలగట్టు గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు వివరించారు. లబ్ధి పొందిన వారి నుంచి ఎమ్మెల్యే తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుంపలగట్టు పంచాయతీకి సంక్షేమ పథకాల రూపంలో రూ. 8కోట్ల 25లక్షలా 62వేల రూపాయలు లబ్ధిదారులకు అందాయన్నారు. గృహ నిర్మాణం, రోడ్లనిర్మాణం, నాడు–నేడు, జల జీవన్ మిషన్ ద్వారా కోటీ 69లక్షల 46వేల రూపాయలు వచ్చాయన్నారు. టీడీపీ పాలనలో రైతులకు పరిహారం ఎప్పుడు వచ్చేదో రైతులకు తెలిసేది కాదని అన్నారు. కానీ నేడు నష్టపోయిన రైతులకు ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్‌లో పరిహారం అందుతోందని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేకపోతే గిట్టుబాటు ధర కల్పించి రైతుల నుంచి ప్రభుత్వం కొంటోందని అన్నారు.

దోశ వేసిన ఎమ్మెల్యే

దుంపలగట్టు హరిజనవాడలో ఇంటింటికి వెళుతున్న సందర్భంగా హోటల్ దగ్గరకు వచ్చారు. ఆమెకు ప్రభుత్వం నుంచి వచ్చిన లబ్ధిని వివరించారు. అనంతరం కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సరదాగా దోశ వేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరిపాల్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్ధిక్, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, సర్పంచ్ రెడ్యం నాగవేణి, ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు అన్నవరంలో..

చాపాడు : మండలంలోని అన్నవరం గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాధా కృష్ణవేణి తెలిపారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికి ప్రజలతో మాట్లాడనున్నారు. ఇదే క్రమంలో గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆమె తెలిపారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. పట్టణంలోని 11, 22 వార్డుల్లో గురువారం ఆయన పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. స్థానిక సర్వాయపల్లె రోడ్డులోని ఓ వీధిలో ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం, 22వ వార్డులోని జోసెఫ్ పేటలో చేపట్టనున్న పైపులైన్ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మూలె సుధాకర్‌రెడ్డి, ఆర్.వెంకటసుబ్బయ్య, కె.రమణమూర్తి, మైనారిటీ నాయకులు గౌస్ పీర్, నాయబ్ రసూల్, ఖాదర్, మున్సిపల్ కమిషనర్ రాముడు, మున్సిపల్ ఏఈ నిరంజన్ రెడ్డి, 11, 22 వార్డుల కౌన్సిలర్లు ఇందిరా రమణి, వెంకటసుబ్బన్న, వార్డు ఇన్‌చార్జిలు నాగయ్య, సురేష్, కిరణ్మయి, రవి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

బ్రహ్మంగారిమఠం : మండలంలోని కస్తూర్బా ఉన్నత పాఠశాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థునులు 38మందికి మైదుకూరుకు చెందిన గాయత్రీ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను గురువారం అందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనూష మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించిన ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బి.మఠంలోని వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్, గాయిత్రీ సేవా ట్రస్టు ఫౌండర్ చైర్మన్ డాక్టర్ నిగినే వెంకటేశ్వర్లు, ట్రస్ట్ కార్యదర్శి మధు, ఉపకార్యదర్శి శివానందరెడ్డి, సభ్యులు సుబ్బయ్య, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

కలసపాడు : దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆలయాలలో శ్రీపోలేరమ్మ, పోతురాజుస్వామి, శ్రీయల్లమ్మ, శ్రీసత్తెమ్మ, శ్రీనాగదేవతా సహిత శ్రీవల్లీదేవసేనా సమేత సుబ్రమ్మణ్యేశ్వరస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

పోరుమామిళ్ల : స్థానిక గిరిజన గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల హెడ్మాస్టర్ పవన్‌కుమార్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి జిల్లా అధికారులను కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజులుగా పవన్‌కుమార్ విద్యార్థులతో టాయ్‌లెట్స్ కడిగిస్తున్నారని దీనిపై అధికారులు చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకపోతే తాము జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి సంస్థ నాయకులు పాల్గొన్నారు.


మరుగుదొడ్లను శుభ్రం చేస్తున్న విద్యార్థులు